శనివారం 1 ఆగస్టు, 2009 ఆంధ్రజ్యోతి

# విద్యార్థులకు యూనిఫారమ్ పంపిణీ

సూరేపల్లి(భట్టిప్రోలు), జూలై 31(ఆన్‌లైన్): భట్టిప్రోలు మండలంలోని సూరేపల్లి విపి అండ్ జీఎస్‌ఎం పాఠశాల విద్యార్థులకు రేపల్లె ఎంసిఏ ఆధ్వర్యంలో శుక్రవారం యూనిఫారమ్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కె.వాసుదేవరావు మాట్లాడుతూ, ఎంసిఏ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాల్లో భాగంగా సూరేపల్లి విద్యార్థులకు యూనిఫారమ్, నోటుపుస్తకాలు, బ్యాగ్‌లు, జామెంట్రీబాక్సులు అందించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఇవో ఎస్‌కె ఎండీ రుహుల్లా, ఎంసిఏ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ కెవి సుబ్బారావు, కార్యదర్శి వేజండ్ల ప్రకాశరావు, పాఠశాల అధ్యక్షులు వేపూరి చలమయ్య, కరస్పాండెంట్ రావు రమణరావు, హెచ్‌ఎం రామనాథం, రామకృష్ణ, గ్రీన్‌కోర్ ఉపాధ్యాయులు సిహెచ్ బాలసుబ్రహ్మణ్యం, ఓలేరు పాఠశాల మాజీ హెచ్‌ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

http://www.andhrajyothy.com/tabloids/2009/aug/1/gnt/zDELTA5.PDF